




www.manavaarthamirror.com

మన వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సంపుటి 02 — సంచిక 118 — రంగారెడ్డి — మంగళవారం 22 సెప్టెంబర్ 2026 — ఎడిటర్ :శ్రీధర్‌యాదవ్ — పేజీలు :8 — వెల:4/రూ


# తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర

- లింగాల కేదారి, పుష్పలత సేవలు మరువలేనివి
- వారి కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం : అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం



తెలంగాణ మలిదశ ఉద్యమంలో అంకితభావంతో సేవలందించిన లింగాల కేదారి, ఆయన భార్య పుష్పలత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) నుంచి రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందించాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ మలిదశ ఉద్యమ సమయంలో లింగాల కేదారి, పుష్పలత అంకితభావంతో అందించిన సేవలను సీఎం గుర్తు చేసుకున్నారు. కేదారి దంపతులు ఒక సాధారణ హోటల్ నడుపుతూ, అన్నం పరబ్రహ్మ స్వరూపమని, వృథా చేయకూడదని అవగాహన కల్పిస్తూ, సమాజం పట్ల ఎంతో బాధ్యతగా నడుచుకున్నారు. ఉద్యమ సమయంలో వీరు ఉచితంగా భోజనం, టిఫిన్లు, టీలు అందించారు. హనుమకొండలోని శాంతినగర్, పోస్టల్ కాలనీకి చెందిన లింగాల కేదారి 2026 సెప్టెంబర్ 9న, ఆయన భార్య పుష్పలత 2026 సెప్టెంబర్ 10న విషాదకర సంఘటనలో మరణించిన సంగతి తెలిసిందే. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు వారి కుటుంబాన్ని ఆదుకోవడానికి సీఎంఆర్ఎఫ్ నుంచి సీఎం ఓఎస్డీ రూ.10 లక్షల ఆర్థిక సహాయాన్ని మంజూరు చేశారు. మంజూరైన ఆర్థిక సాయాన్ని అర్హులైన చట్టబద్ధ వారసులు, కుటుంబ సభ్యులకు అందించేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ కలెక్టర్‌ను ముఖ్యమంత్రి ఆదేశించారు. **మండల రాజు కుటుంబానికి రూ.5 లక్షల సాయం**తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ మిగతా2లో...



# పార్టీ శ్రేణుల అణచి వేతకు రాష్ట్ర సర్కారు కుట్ర

- ప్రభుత్వ వైఖరి మారకుంటే ఉద్యమానికి శ్రీకారం
- మేం తప్పులు చేస్తే చర్యలు తీసుకోవచ్చు
- సిరిసిల్లలో 8 వేల ఎకరాలు? కబ్జా చేసిందెవరు? : బీఆర్ఎస్ నేతల అరెస్టుకు కేటీఆర్ ఖండన
- జూరాలలో నీళ్లున్నా ఎందుకు విడుదల చేయటం లేదు?
- ప్రభుత్వ వైఖరి మారకుంటే ఉద్యమానికి శ్రీకారం : నేతల అరెస్టుకు కేటీఆర్ ఖండన

జూరాల ప్రాజెక్టులో నీరు ఉన్నప్పటికీ ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె తారక రామారావు (కేటీఆర్) విమర్శించారు. జూరాల ప్రాజెక్టు వద్దకు వెళ్లేందుకు యత్నించిన బీఆర్ఎస్ శ్రేణులను అణచివేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కుట్ర చేస్తున్నదని అన్నారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ వరద జలాలపై కట్టిన ప్రాజెక్టులకు ఏపీ ప్రభుత్వం నీరు తీసుకెళ్తుంటే ఇక్కడ నికర జలాలపై నిర్మించిన ప్రాజెక్టుల కింద కూడా నీరు ఇవ్వడం లేదని చెప్పారు. ఈ ఏడాది వచ్చిన 248 టీఎంసీల కృష్ణా జలాల్లో తెలంగాణ మిగతా2లో...

# ‘దానం’ పిటిషన్ విచారణకు అనుమతి

- రేపు సుప్రీంకోర్టులో విచారణ



దానం నాగేందర్ పిటిషన్ విచారణకు అత్యున్నత న్యాయస్థానం అనుమతించింది. తెలంగాణ హైకోర్టు అనర్హత ఆదేశాల నేపథ్యంలో ఉప ఎన్నిక నోటిఫికేషన్‌పై ఆందోళనగా ఉందని దానం నాగేందర్ తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహిత్గి సుప్రీంకోర్టుకు నివేదించారు. అందువల్ల ఈ పిటిషన్‌పై అత్యవసర విచారణ చేపట్టాలని అభ్యర్థించారు. పార్టీ ఫిరాయించారన్న కారణంతో తనను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు శుక్రవారం ఇచ్చిన తీర్పును ఈనెల 19న దానం నాగేందర్ సుప్రీంకోర్టులో మిగతా2లో...

# బీఆర్ఎస్ ఎమ్మెల్సీలకు హైకోర్టు నోటీసులు

- స్పీకర్‌ను దూషించారన్న ఆరోపణల కేసులో..



స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను దూషించారన్న ఆరోపణలతో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధుసూదన్, నవీన్ కుమార్‌రెడ్డిలకు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. రిమాండ్‌ను తిరస్కరిస్తూ ఈనెల ఎనిమిదిన కింది కోర్టు జారీ చేసిన ఉత్తర్వులను రద్దు చేయాలంటూ ఏపీపీ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ మధుసూదన్ రావు సోమవారం విచారించారు. పీపీ వాదిస్తూ స్పీకర్ కులం తెలిసేలా కావాలనే అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీలను రిమాండ్‌కు పంపేందుకు మెజిస్ట్రేట్ నిరాకరించడం చట్ట వ్యతిరేకమన్నారు. పలువురు సాక్షుల వాంగ్మూలాలతోపాటు మిగతా2లో...

# కేసీఆర్ హయాంలో ఆంధ్ర ప్రాజెక్టులకు మేలు : జూపల్లి కృష్ణారావు



గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యపూరిత విధానాల వల్లే నేడు రాష్ట్రంలో నీటి నిల్వలు తగ్గి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతా2లో...

# ప్రతి గ్రామపంచాయతీని మోడల్‌గా తీర్చిదిద్దాలి: మంత్రి సీతక్క



: ప్రతి గ్రామపంచాయతీని మోడల్ పంచాయతీగా తీర్చిదిద్దాలని తెలంగాణ మంత్రి సీతక్క వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని పంచాయతీరాజ్ కమిషనర్ కార్యాలయంలో మంత్రి సీతక్క ఈరోజు (సోమవారం) ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. అక్టోబర్ 2వ తేదీన గ్రామసభలు నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ ఏడాది చేపట్టాల్సిన పనుల ప్రణాళికపై సమీక్షించారు. ఈ సమావేశానికి స్పెషల్ సీఎస్ దానకిషోర్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి సీతక్క దిశానిర్దేశం చేశారు. ఎల్‌నినో తీవ్రత అందరికీ తెలుసునని.. ఈ పరిస్థితులపై అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. **రూ.50 లక్షల పనులు చేపట్టేలా ప్రణాళిక చేస్తున్నాం..** అక్టోబర్ 2వ తేదీన మిగతా2లో...



# జూరాల వద్ద హైటెన్షన్

- సాగునీటి కోసం రైతుల ఆందోళన
- ప్రాజెక్టు వద్దకు వెళ్లేందుకు మాజీ ఎమ్మెల్యే చిట్టెం యత్నం, అరెస్ట్
- ఆయకట్టు రైతులకు సాగునీరు విడుదల చేయాలని డిమాండ్
- డ్యాం చుట్టూ పోలీస్ పహారా
- గులాబీ నేతలు వర్సెస్ పోలీసుల మధ్య వాగ్వాదం, తోపులాట
- రైతుల నిరసనకు మద్దతుగా బీఆర్ఎస్ ధర్నా, హౌస్ అరెస్టులు

ప్రియదర్శిని

జూరాల ప్రాజెక్టు నుంచి సాగునీటిని విడుదల చేయాలంటూ బీఆర్ఎస్ ఇచ్చిన పిలుపుతో ఉమ్మడి పాలమూరు జిల్లాలో ఉద్రిక్తత నెలకొంది. జూరాల డ్యాం ముట్టడికి రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు తరలిరావడంతో ప్రాజెక్టు వద్ద హైటెన్షన్ నెలకొంది. రైతుల ఆందోళనకు మద్దతుగా జూరాల డ్యాంపై ధర్నాకు బీఆర్ఎస్ పిలుపునివ్వడంతో పోలీసులు

మిగతా2లో...

# సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు షాక్

- పౌరసత్వం కేసులో దర్యాప్తునకు ఆదేశాలు
- పౌరసత్వం పొందడానికి మూడేండ్ల ముందే ఎన్నికల జాబితాలో సోనియా పేరు ఉందని ఆరోపణలు
- గతంలో దీనిపై దర్యాప్తును తిరస్కరించిన మేజిస్ట్రియల్ కోర్టు
- తాజాగా దాన్ని కొట్టివేస్తూ ఆదేశాలు



# బీఎస్ఎఫ్ వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి పిలుపు



**సికింద్రాబాద్, సెప్టెంబర్ 28:** బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ (బీఎస్ఎఫ్) రెండు దశాబ్దాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించి విజయవంతం చేయాలని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఎస్ఎఫ్ వ్యవస్థాపకుడు డాక్టర్ పిడమర్తి రవి పిలుపునిచ్చారు. బీఎస్ఎఫ్ రెండు దశాబ్దాల ఉత్సవాల కరపత్రాన్ని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో విడుదల చేశారు.ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ.. ఎన్నో చారిత్రక సంఘటనలు, సామాజిక ఉద్యమాలకు వేదికగా నిలిచిన ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో 2006 సెప్టెంబర్ 28న బహుజన స్టూడెంట్ ఫెడరేషన్‌ను స్థాపించినట్లు తెలిపారు. బీఎస్ఎఫ్ స్థాపించి 20 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రెండు దశాబ్దాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని రాష్ట్ర కమిటీకి విజ్ఞప్తి చేశారు. బీఎస్ఎఫ్ కార్యక్రమాలంటే తనకు ఎప్పటికీ ఇష్టమని, సంస్థ ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, అగ్రవర్ణాల్లోని పేద విద్యార్థులకు ఉస్మానియా యూనివర్సిటీలో అండగా నిలిచామని, ఆనాటి జ్ఞాపకాలు పదిలంగా ఉన్నాయని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో నీలి జెండాకు, కాషాయం జెండాకు మాత్రమే పోటీ ఉంటుందని అన్నారు.బీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు బోరెల్లి సురేష్ మాట్లాడుతూ సెప్టెంబర్ 28న ఉదయం 10 గంటలకు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ ఆవరణలో జెండా ఆవిష్కరణ, అనంతరం సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ పిడమర్తి రవి, విశిష్ట అతిథులుగా బీసీ లేబర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు మణికంఠ, గిరిజన జేఏసీ చైర్మన్ రాజేష్ నాయక్ హాజరవుతారని చెప్పారు.కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు కందుల శ్రీను, డాక్టర్ గుంటి ప్రభాకర్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎండీ రహీం, ఓయూ జేఏసీ నాయకులు డాక్టర్ అందే కృష్ణ, గడ్డం శ్రీరామ్, జోగు గణేష్, బీఎస్ఎఫ్ ఓయూ ఉపాధ్యక్షుడు ఆరెకంటి శ్రీకాంత్, శేఖర్, సతీష్, గాంధీ తదితరులు పాల్గొన్నారు.

# మాణికేశ్వర్‌నగర్‌లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలి



టీఎస్ఎస్‌పీడీసీఎల్ అధికారికి టీడీపీ నాయకుల వినతి

**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 21...** మాణికేశ్వర్‌నగర్‌లో అధిక విద్యుత్ లోడ్ కారణంగా తరచూ విద్యుత్ అంతరాయాలు ఏర్పడుతున్నాయని, సమస్య పరిష్కారానికి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని టిటిడిపి తార్నాక డివిజన్ అధ్యక్షుడు గండికోట విజయ్‌కుమార్ కోరారు. ఈ మేరకు సోమవారం తార్నాక టీఎస్ఎస్‌పీడీసీఎల్ సహాయ ఇంజినీర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ విద్యుత్ లోడ్‌కు సరిపోవడం లేదని, రోడ్డు పక్కన ఇళ్లకు ఆనుకుని ఉండటంతో విద్యుత్ అంతరాయాల సమయంలో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. రాత్రి వేళల్లో తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పిల్లలు, వృద్ధులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమస్యను పరిశీలించి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో పాటు, ప్రస్తుతం ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బోదాసు రవి, శివరాత్రి గోపి, ఆలకుంట గణేష్, జి. రాము, బోదాసు విజయ్, గండికోట నాగరాజు, చింటు తదితరులు పాల్గొన్నారు.

# వినాయకునికి క 108 రకాల నైవేద్యాల సమర్పణ

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 21**

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో ప్రతిష్టించిన గణపతి దేవునికి 108 రకాల నైవేద్యాలను భక్తిశ్రద్ధలతో సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వేముల సతీష్, ప్రధాన కార్యదర్శి మోర శివకుమార్, కోశాధికారి పొట్టవత్తిని నాగభూషణం, ఉపాధ్యక్షులు సిరిపురపు ఆనందం, అనుమల్ల మల్లేశం, ప్రచార కార్యదర్శి మిట్టపల్లి జగన్, మిట్టపల్లి రాజేందర్, లక్ష్మణ్, అనుమల్ల ప్రవీణ్, రాజయ్య సంఘ సభ్యులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఘనంగా కుంకుమార్చన**

అల్లిపూర్ లోని ఎంభారీ వాడకట్టు పటేల్ యూత్ ఆధ్వర్యంలో అర్చకులు అంగడి పరమేశ్వర్ పర్యవేక్షణలో వినాయక నవరాత్రులలో భాగంగా సోమవారం రోజు కుంకుమార్చన అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మహిళలు, పిల్లలు పెద్దలు పాల్గొని ఆనందంగా దేశం, ధర్మం బాగుండాలని,



పాడిపంటలు పుష్కలంగా పండి, దేశం, రాష్ట్రం, సస్యా శ్యామలంగా రైతులు, ప్రజలు అభివృద్ధి లో ఉండాలని కోరుకున్నారు.

# సేవే సంకల్పం.. ప్రజలే ప్రాధాన్యం.. బిజెపి నాయకులు శ్రీరామ్ వెంకటేష్





**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 21:** ప్రజాసేవే లక్ష్యంగా, ప్రజల సంక్షేమమే ప్రాధాన్యంగా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్నట్లు బిజెపి నాయకులు శ్రీరాం వెంక టేష్ తెలిపారు. తార్నాక ప్రజల తో తన అనుబంధాన్ని మరింత బలోపేతం చేసు ుకుం టూ సేవా కార్యక్రమాల్లో మరింత ఉత్సాహం, అంకితభావంతో ముం దుక ు సాగనున్నట్లు పేర్కొన్నా రు. తాజాగా నిర్వహించిన చిత్రీక రణ కార్యక్రమం కేవలం ప్రచార ఫలకం కోసం మాత్రమే కాదని, ప్రజాసేవలో సాగుతున్న తన ప్రయాణానికి ప్రతిబింబంగా నిలుస్తుందని తెలిపారు. సేవ, క్రమశిక్షణ, నిబ ద్ధతతో ప్రజల కోసం పనిచేస్తూ, తార్నకను తన గుండెల్లో నిలుపుకుని ప్రజ ాసేవను బాధ్యతగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు."సేవే సంకల్పం... ప్రజలే ప్రాధాన్యం" అనే నినాదంతో ప్రజలకు



మరింత చేరువగా ఉంటూ, వారి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి కొనసాగిస్తానని తెలిపారు.

# మధురనగర్ కాలనీలో ఘనంగా అన్నదానం

**-గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయకులు**



**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 21:** గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని మధురనగర్ కాలనీలో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, కాలనీ అధ్యక్షుడు బ్రహ్మాచారి, ప్రధాన కార్యదర్శి రాజు సాగ ర్, డాక్టర్ సంజీవరెడ్డి, రామ్‌రెడ్డి, మంత్రి రామ్‌చందర్, గుర్రం పవన్‌కుమార్, మేకల కీర్తి, హర్ష కిరణ్, భాను, ప్రవీణ్‌రెడ్డి, మహేష్‌కుమార్, శైలేందర్, ఎంపీపీ సత్యనారాయణ, ఎల్లయ్య గౌడ్, అంబాల రాజేశ్వరరావు, హనుమంతు ముదిరాజ్, దత్త సాయి, బైరి సురేష్, కుమారస్వామి, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాథుడి దర్శనం చేసుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది.

# దాతృత్వం చాటుకున్న పూర్వ విద్యార్థులు



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 21** చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002--2003లో కలిసి చదువుకున్న మిత్రుడు బర్కం అంజి అకాల మరణం చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న పూర్వ విద్యార్థులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మిత్రుడి కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో అందరూ కలిసి 70,100 వేల రూ.సోమవారం చెక్కు రూపంలో కుటుంబ సభ్యులకు అందజే శారు.పూర్వ మిత్రుడు మధ్య భౌతికంగా లేకపోయినా ఆయనతో ఉన్న స్నేహం, జ్ఞాపకాలు ఎప్పటికీ తమతోనే ఉంటాయని మిత్రులు తెలిపారు. భవిష్యత్తులోని ఆయన కుటుంబానికి అవసరమైన సమయంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఆనగంటి వెంకటేశం, కాకి సుందర్, నందగిరి లింగస్వామి, మాటూరు రవి, బొడిగె మహేష్, అవిశెట్టి అశోక్, పబ్బు లింగస్వామి, చుక్క రమేష్, లగ్గోని లింగస్వామి, బర్రె శీను, పబ్బు శ్రీను, రోడ్డ భగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు..

# తార్నాకలో ఘనంగా అన్నప్రసాద కార్యక్రమం

**హాజరైన బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు బండ కార్తీక చంద్రారెడ్డి**

**సికింద్రాబాద్, వార్త మిర్రర్ సెప్టెంబర్ 21:** సెంటెన్స్ స్కూల్ పక్కన లేబర్ అడ్డా ఆటో స్టాండ్ వద్ద మల్లి కంటి వీరన్న, రమాదేవి ఆధ్వర్యంలో అన్నప్ర సాద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు, జీహెచ్ఎంసీ మాజీ మేయర్ బండ కార్తీక చంద్రారెడ్డి ప ాజరై అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బండ చంద్రారెడ్డి, బీజేపీ సీనియర్ నాయకుడు వేణు యాదవ్, లాలాపేట డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఉపేందర్ యాదవ్, బీజేపీ నాయకులు బండ శివరెడ్డి, కొని సంపత్, టెంపుల్ సాయి, మణికంఠ, కేదారి తదితరులు పాల్గొ న్నారు.అ న్నప్రసాద కార్యక్రమంలో ఆటో మల్లయ్య, పెయింటర్ రాజు, రజక రవి, నరే ష్, వెంకన్న, శ్రీనివాస్, ఆటో శీను, లక్ష్మణ్‌స్వామి, కనకరాజు తదితరు లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులు, స్థానికులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు.



# ఓయూ క్యాంప్ నంబర్ 6లో గణనాథుడికి ప్రత్యేక పూజలు

**సికింద్రాబాద్, వార్తా మిర్రర్ సెప్టెంబర్ 21...** తార్నాక డివిజన్‌లోని ఓయూ క్యాంప్ నంబర్ 6లో గణనాథుడి ప్రత్యేక పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. బీఆర్ఎస్ యువజన నాయకుడు రామేశ్వర్ గౌడ్, బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి జింకల మల్లేష్ తో కలిసి ఆయన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని భక్తులకు స్వయంగా అన్నం వడ్డించారు.ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి జింకల మల్లేష్‌తో పాటు స్థానికులు ప్రశాంత్, ఆర్. నాగరాజు, రాజు గౌడ్, రమేష్ యాదవ్, భూపాల్, రాంబాబు ముదిరాజ్, అరుణ్ కుమార్, శేఖర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## గణేశ్ నిమజ్జన కేంద్రాల్లో ఏర్పాట్లను పరిశీలించిన- యాదాద్రి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్



**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి**యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపిఎస్ గణేశ్ నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా మరియు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు చౌటుప్పల్ డివిజన్ పరిధిలోని వివిధ నిమజ్జన కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా సంగెం చెరువు, తుమ్మలగూడెం చెరువు,రామన్నపేట మరియు వలిగొండ చెరువుల వద్ద నిమజ్జనానికి సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అక్కడి పరిస్థితులను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నిమజ్జన సమయంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బారికేడింగ్, విద్యుత్ సరఫరా, లైటింగ్, పారిశుద్ధ్యం, ట్రాఫిక్ నియంత్రణ, క్రేన్ల ఏర్పాటు, రక్షణ చర్యలు మరియు పోలీసు బందోబస్తు వంటి అంశాలపై ఎస్పీ సంబంధిత అధికారులతో వివరంగా చర్చించారు.విద్యుత్ శాఖ, మున్సిపల్ శాఖ అధికారులు, క్రేన్ నిర్వాహకులు మరియు ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలోని పోలీసు అధికారులతో సమన్వయం చేసుకుంటూ నిమజ్జన ప్రక్రియ సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు.నిమజ్జన కేంద్రాల వద్ద ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా ప్రజలు, గణేశ్ ఉత్సవ కమిటీలు, వివిధ శాఖల అధికారులు మరియు పోలీసు శాఖ సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు.అలాగే నిమజ్జనానికి వచ్చే భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ, కేటాయించిన మార్గాల్లోనే రాకపోకలు సాగించాలని, నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖకు సహకరించాలని కోరారు.ఈ పర్యటనలో చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, వలిగొండ మరియు రామన్నపేట పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, సంబంధిత పోలీసు అధికారులు, విద్యుత్ మరియు మున్సిపల్ శాఖల అధికారులు, క్రేన్ నిర్వాహకులు తదితరులు పాల్గొని ఆయా ప్రాంతాల్లోని పరిస్థితులు మరియు ఏర్పాట్లను ఎస్పీ గారికి వివరించారు.గణేశ్ నిమజ్జనం -- భక్తుల భద్రతే పోలీసుల ప్రధాన ప్రాధాన్యత అని అన్నారు

## పరిశుభ్రమైన గ్రామం - ఆరోగ్యకరమైన సమాజానికి నాంది.!

**-సర్పంచ్ ఆధ్వర్యంలో అవగాహనా స్వచ్ఛతా సేవా కార్యక్రమాలు.!**

**-కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరితో పర్యావరణ పరిరక్షణ పట్ల 'ప్రతిజ్ఞ' చేయించిన- సర్పంచ్**




**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి** భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో జాతీయ ఆరోగ్య మిషన్ లో భాగంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు జరుగుతున్న స్వచ్ఛతా హి సేవా 2026 కార్యక్రమం లో భాగంగా.కార్యక్రమంలో ప్రధానంశాలుప్రజలకు మొక్కల పెంపకం పట్ల అవగాహన కల్పించడానికి పాఠశాల లో మొక్కలతో ఆకర్షణీయమైన చిత్రపటం ద్వారా అవగాహన కల్పించడం జరిగింది..ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సర్పంచ్ మాట్లాడుతూ...విద్యార్థులకు 1-తడి చెత్త, 2- పొడి చెత్త, 3-శానిటరీ చెత్త, 4,ప్రత్యేక హానికర చెత్త వంటి నాలుగు రకాల చెత్తను విభజించి ఏ విదంగా చెత్త సేకరణ వాహనములో వేయాలో అవగాహన కల్పించి వారి ఇళ్లల్లో వివరించాలని సూచించారు.వీటితో పాటు గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ కనీసం 6 మొక్కల చొప్పున నాటి పర్యావరణాన్ని కాపాడవలసిన బాధ్యత మనందరిది అని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణాన్ని, నీటిని, నేలను కాపాడుకోవాలని,స్వచ్ఛతా హి సేవా 2026 కార్యక్రమంలో గ్రామప్రజలు భాగస్వాములై ఆదర్శ స్వచ్ఛ తాజ్ పూర్ గా మార్చడానికి పూర్తి సహకారం అందించాలని సర్పంచ్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో సామాజిక వేత్త డా, ర్యాకల శ్రీనివాస్,ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఏ ఏ పి సి చైర్మన్ వరిగంటి రమ్య,పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్,పాలకవర్గ సభ్యులు,ఉపాధ్యాయ బృందం,మహిళలు,ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు....

## వీరాపూర్ 4, 6వ వార్డుల సమస్యలు పరిష్కరించాలి

**ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు గ్రామస్థుల వినతి...**



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 21** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం వీరాపూర్ గ్రామంలోని 4వ, 6వ వార్డుల్లో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆయా వార్డుల గ్రామస్థులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రాలు సమర్పించారు. 4వ వార్డులో సుమారు 45 మంది ఓటర్లు నివసిస్తున్న ప్రాంతంలో గత 15 సంవత్సరాలుగా పలు మౌలిక వసతుల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని గ్రామస్థులు తెలిపారు. ముఖ్యంగా సోమ ధర్మయ్య ఇంటి నుంచి జవ్వాజి శ్రీనివాస్ ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మించడంతో పాటు డ్రైనేజీ సౌకర్యం కల్పించాలని కోరారు. వర్షాకాలంలో డ్రైనేజీ లేక నీరు ఇళ్ల పరిసరాల్లో నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా 6వ వార్డులోని ఆరోవాడ మహేంద్ర నగర్ కాలనీలో మట్టి రోడ్డును సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయాలని, విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయడంతో పాటు డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని కోరారు. ప్రధాన రహదారి నుంచి కాలనీలోని ఇళ్ల వరకు సరైన డ్రైనేజీ లేక వర్షపు నీరు, మురుగునీరు నిలిచిపోతున్నాయని తెలిపారు. రెండు వార్డుల్లోని సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సీసీ రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ సౌకర్యం వంటి మౌలిక వసతుల పనులను త్వరితగతిన చేపట్టేలా సంబంధిత అధికారులను ఆదేశించాలని గ్రామస్థులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జవ్వాజి శ్రీనివాస్ గౌడ్, కనికరపు స్వామి, నీలి మల్లయ్య, సోమ రావులు, సోమ బుచ్చన్న, సోమ వరలక్ష్మి, సోమ రాజు, సోమ నవ్య పాల్గొన్నారు.

## నవమి పర్వదినం పురస్కరించు కొని ప్రత్యేక పల్లకి సేవ..

**- స్వామి వారికి పంచామృత అభిషేకం, ముడుపు సమర్పణ**

**- ఉచిత అమృత నిర్గుండి కశాయం వితరణ**

**వార్త మిర్రర్ జగిత్యాల సెప్టెంబర్ 21** ఆదివారం భానువాసరే భాద్రపద మాసం శుక్ల పక్షం నవమి పర్వదినం సందర్భంగా శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్య నారాయణ స్వామి వారికి పంచామృత అభిషేకం సూర్య భగవానుని విశిష్టత: ఆదివారం -- సూర్య భగవానుని ప్రత్యేక దినంఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్య భగవానుని (సూర్యుని)కి అంకితమైన పవిత్రమైన రోజు. ఈ రోజు సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యము, ఆయుష్మానుభవం, విజయం, ధనం, ప్రసిద్ధి లభిస్తాయని విశ్వాసం ఉంది. తదియ పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో శ్రీ సూర్య భగవానుకి, ప్రత్యేక పూజల అనంతరం ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. తదనంతరం అమృత నిర్గుండి కశాయం ఉచిత వితరణ చేయడం జరిగినది. తదనంతరం సూర్య భగవాన్ కు భక్తులు ముడుపులు కట్టారు. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ చైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ వొడ్నాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వడ్లగట్ట శంకర్, సహాయ కోశాధికారి గోపి, వడ్లగట్ట శంకర్, భారతాల రాజసాగర్, వోడ్నాల లత, వేముల రాజేష్, తాటిపల్లి ప్రవీణ్, హరీష్, అర్చకులు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. సూర్యుని మంత్రం: ఓం భాస్కరాయ విద్మహే మార్తశీడాయ దీమహే తన్నో సూర్య ప్రచోదయాత్. ఓం సూర్యాయ నమః




## రైతులకు వేరుశనగ విత్తనాల పంపిణీ



**కల్వకుర్తి సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి:-** వేరుశనగ విత్తనాలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి, వెల్దండ మండలాల్లో సోమవారం పంపిణీ చేశారు.వెల్దండ మండల కేంద్రంలోని రైతు వేదికలో, కల్వకుర్తి పట్టణంలోని రైతు వేదికలో జరిగిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొని రైతులతో మాట్లాడుతూ..పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు.ఇటీవల 30 మంది రైతులతో కూడిన రైతు ఆత్మ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన గోలి సుదర్శన్ రెడ్డిని ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణ రెడ్డి సన్మానించారు. రైతుల సంక్షేమం కోసం కమిటీ ద్వారా సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు.అనంతరం వెల్దండ గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఐస్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ఉపయోగపడే సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత మండలాల నాయకులు, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## బోరు మోటార్ల, కేబుల్ వైర్ల దొంగ అరెస్ట్

**- ఎస్సై కురుమూర్తి**



**కల్వకుర్తి, సెప్టెంబర్ 21 వార్త మిర్రర్ ప్రతినిధి:-** గత నెల రోజులుగా కల్వకుర్తి,ఊర్కొండ మండలాల చుట్టుపక్కల ప్రాంతాల్లో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న బోరు మోటార్లు, కేబుల్ వైర్ల దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. రైతుల వ్యవసాయ పొలాల వద్ద రాత్రి వేళల్లో అవర్చిన బోరు మోటార్లు, కేబుల్ వైర్లను గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనం చేస్తుండటంతో రైతులు ఆందోళనకు గురయ్యారు.ఈ నేపథ్యంలో పోలీసులు దొంగతనాల పై ప్రత్యేక దృష్టి సారించి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో నేపాల్‌కు చెందిన కృష్ణ దామి అనే వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అతడిని విచారించగా వ్యవసాయ పొలాల వద్ద నుంచి బోరు మోటార్లు, కేబుల్ వైర్లను దొంగతనం చేసినట్లు పోలీసులు వెల్లడించారు.నిందితుడి వద్ద నుంచి ఒక బోరు మోటార్‌తో పాటు సుమారు 500 మీటర్ల కేబుల్ వైర్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని పై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

## గణనాథుడి సన్నిధిలో ఫుడ్ కమిషన్ చైర్మన్

**- గోలి శ్రీనివాస్ రెడ్డి**



**కల్వకుర్తి సెప్టెంబర్ 21వార్త మిర్రర్ ప్రతినిధి:-** ఆమనగల్లు పట్టణంలో బుద్ధినాథ్ వినాయక ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వినాయకుడికి పుష్పాలు, కొబ్బరి కాయలు సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని గణనాథుడిని ప్రార్థించారు. అనంతరం ఉత్సవ నిర్వాహకులు అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో స్థానిక బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ ఖలీల్, కోట శ్రీనివాస్, చుక్క నిరంజన్, సురమల్ల సుభాష్, చందు, కుడుముల శ్రీనివాస్ రెడ్డి, అనంతుల సైదులు, శ్రీశైలం, గుత్తి బాలస్వామి, రాములు, ఉత్సవ నిర్వాహకులు సతీష్, కిరణ్, బుజ్జి, చింటు, గణేష్, కార్తిక్, భరత్, వస్పుల కృష్ణ, శివతో పాటు కార్యకర్తలు, యువకులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్బంగా నివాళులు



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 21** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ గ్రామంలోని శ్రీ మార్కండేయ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో సోమవారం రోజున స్థానిక పద్మశాలి సంఘ భవనంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి వారి సేవలను కొనియాడి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వేముల సతీష్, ప్రధాన కార్యదర్శి మోర శివకుమార్, కోశాధికారి పొట్టవత్తిని నాగభూషణం, ఉపాధ్యక్షులు సిరిపురపు ఆనందం, అనుమల్ల మల్లేశం, ప్రచార కార్యదర్శి మిట్టపల్లి జగన్, యువ జన సంఘం అధ్యక్షులు మోర గణేష్, కోశాధికారి నామని లక్ష్మీనరసయ్య, మిట్టపల్లి రవీందర్, బొమ్మకంటి రవికుమార్, వంగరి నరేష్, అనుమల్ల శంకర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులకు ఘన సన్మానం




**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి 21** గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందిస్తూ, కష్టకాలంలోనూ ప్రజలకు అండగా నిలిచిన వైద్యులను జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ యువమిత్ర యూత్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కరోనా మహమ్మారి, స్వైన్‌ఫ్లూ వంటి విపత్కర పరిస్థితుల్లో ప్రజలు భయాందోళనలకు గురైన సమయంలోనూ గ్రామీణ ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించిన డాక్టర్ జలందర్, డాక్టర్ రాజేంద్రప్రసాద్, డాక్టర్ రాజేశం, డాక్టర్ రాము, డాక్టర్ మధులను యువమిత్ర యూత్ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం ప్రతి వైదుృడికి చెట్టు మొక్కను అందజేసి, వైద్య సేవలతో పాటు పర్యావరణ పరిరక్షణపై కూడా అవగాహన కల్పించారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణలో నిరంతరం సేవలందిస్తున్న వైద్యులను గుర్తించి గౌరవించడం తమ బాధ్యతగా భావించి ఈ కాంర్యక్రమాన్ని నిర్వహించినట్లు యువమిత్ర యూత్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజా ప్రతినిధులు, యువమిత్ర యూత్ సభ్యులు, వైద్యులు, స్థానికులు పాల్గొన్నారు.

### ఘనంగా బలరామ జయంతి, రైతు దినోత్సవ వేడుకలు



**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబరు 21** బలరామ జయంతిని పురస్కరించుకుని రాయికల్ మండలశీ లోని రామజీపేట, భూపతిపూర్ లో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో సోమవారం రోజున బలరాం జయంతి, రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ప్రతి నిధులు జెండాను ఎగురవేసి బలరాముడికి పూజలు నిర్వహించారు. అనంతరం రైతుల సంక్షేమం, వ్యవసాయ అభివృద్ధి, రైతులకు అండగా నిలుస్తూ వ్యవ సాయ రంగ అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ జోనల్ అధ్యక్షులు రావ్ుల లింగారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు తిరుమల శంకర్, మండల అధ్యక్షులు బొడ్గం శైలేందర్ రెడ్డి, గ్రామశాఖ కమిటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

### అల్లీపూర్ లో ఇంటిగ్రేటెడ్ హెల్త్ అండ్ వెల్ నెస్ క్యాంప్




**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 21**జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామ పంచాయితీ భవనం నందు 11 వ ఆయుర్వేద దినమును పురస్కరించుకొని ఇంటిగ్రేటెడ్ హెల్త్ అండ్ వెల్ నెస్ క్యాంప్, ప్రకృతి పరీక్షన్, పోషన్ అభియాన్ కింద అంగన్ వాడి కేంద్రాలతో సమన్వయశీగా ఫుడ్ ఫెస్టివల్ ,లైఫ్ స్టైల్ అసెస్మెంట్ ద్వారా ఆయుర్వేద ఆధారిత పోషణ ప్రోత్సహించడం, యోగ ,మెడిటేషన్ కార్యక్రమం నిర్వహించి పలు వ్యాధులకు ఉచితముగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎంబారి గౌతమి వెంకటేష్, కార్యదర్శి శేఖర్, వార్డ్ మెంబర్లు జాగిరి ప్రశాంత్, అత్తినేని వనిత, కారోబార్ రాజేందర్, అంగన్వాడీ టీచర్లు శారదా, రజిత, మేఘామాల, గంగు ,ప్రభుత్వ ఆయుర్వేద డిస్పెన్సరీ వైద్యురాలు డా.సునీత మామిడాల, ఫార్మాసిస్ట్ జ్యోతి, యోగ సిబ్బంది శ్రీధర్, లింగ మూర్తి, సమత, ఆశ వర్కర్లు కవిత, సుజాత, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి

**వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి సెప్టెంబర్ 21**

తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని రాయికల్‌లో పద్మశాలీలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటాన్ని, ప్రజాసేవకు అంకితమైన ఆయన జీవితాన్ని నాయకులు, ప్రజలు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బోగ రాజేశం మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. తన రాజకీయ జీవితంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బోగ రాజేశం, యువజన




సంఘ అధ్యక్షులు సామల్ల సతీష్ అష్టమవాడ పెద్దలు, యువజన సంఘ కార్యవర్గం, చేనేత కార్మికులు, అభిమానులు తదితరులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించారు.

# తండా గ్రామపంచాయతీలకు నూతన భవనాలను మంజూరు చేయాలి - తెలంగాణ గిరిజన సర్పంచ్ ఫోరం



**యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో తెలంగాణ గిరిజన సర్పంచ్ ఫోరం ఆధ్వర్యంలో తెలంగాణ గిరిజన సర్పంచ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ మరియు యాదాద్రి భువనగిరి జిల్లాలో లోని గ్రామపంచాయతీ నూతన గ్రామపంచాయతీగా ఏర్పడి సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ, ఇప్పటివరకు సొంత పంచాయతీ భవనం లేదు. సర్పంచులు, పాలకవర్గాలు మారు తు న్నా గ్రామపంచాయతీకి భవనం లేకపోవడంతో పరిపాలనా కార్యక్రమాలు, గ్రామ సభలు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అలాగే కొన్ని గ్రామ పంచాయతీలు కట్టడానికి భూమి లేదు వారికి భూమిని కేటాయించి,గ్రామ ప్రజల సౌకర్యం మరియు పంచాయతీ పరిపాలనను దృష్టిలో ఉంచుకొని మా గ్రామపంచాయతీకి సొంత భవనం మంజూరు చేసి, అవసరమైన నిధులు కేటాయించి నిర్మాణం ంచేపట్టేలా చర్యలు తీసుకోవాలని ప్రజావాణి లో గిరిజన సర్పంచ్ ఫోరం ఆధ్వర్యంలో పారిశ్నేకల్ భాస్కర్ రావు గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది, వారు మాట్లాడుతూ తప్పకుండా త్వరలో ((గ్రామపంచాయతీ బిల్డింగు లు మంజూరు చేస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో రామోజీ నాయక్ తండ సర్పంచ్ బానోత్ సతీష్ కుమార్, మరియు దయ్యం బండ తండా సర్పంచ్ సుధాకర్ నాయక్, బద్దు తండా సర్పంచ్ కవిత శ్రీనివాస్ నాయక్,పెద్ద పలుగు తాండ సర్పంచ్ జగన్ నాయక్,చౌక్లతండా బానోత్ పాండు,తదితర పాల్గొన్నారు

# స్వర్గలోక శాంతి, ప్రజల సుఖసంతోషాలు,ఆరోగ్యం, ఐశ్వర్యం, సమాజంలో సౌభ్రావృత్తం నెలకొనాలి

**- సహస్ర దీపారాధన తో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న చౌటుప్పల కాంప్లెక్స్.**

**- ముస్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్,**



**వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి సెప్టెంబర్ 21** చౌటుప్పల్ మున్సిపాలిటీలోని చౌటుప్పల కాంప్లెక్స్ లో ద్వాదశ గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తిశ్రద్ధలతో సహస్ర దీపారాధన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణనాధుడికి దీపారాధన చేసి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చౌటుప్పల మున్సిపల్ చైర్మన్ మోగుదాల పావని రమేష్ గౌడ్, వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్, పాల్గొని మాట్లాడుతూ హిందూ సంప్రదాయంలో దీపారాధనకు



విశిష్టమైన ప్రాధాన్యత ఉంది, దీపం జ్ఞానానికి, పవిత్రతకు, శుభానికి ప్రత్యేకగా భావిస్తారు అని అన్నారు. దీపం చీకటిని తొలగించి వెలుగును ప్రసరింపజేసే దీపం మాదిరిగా నే మన జీవితాల్లో అజ్ఞానం, అశుభాలను తొలగించి జ్ఞానం, సానుకూలత, శాంతి నెలకొనాలని సహస్ర దీపారాధన నిర్వహించడం వెనుక ఆధ్యాత్మిక భావన ఉందని అన్నారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా 1000 దీపాలను వెలిగించి గణపతి స్వామి వారికి సమర్పించడం ద్వారా స్వర్గలోక శాంతి, ప్రజల సుఖసంతోషాలు, ఆరోగ్యం, ఐశ్వర్యం, సమాజంలో సౌభ్రావృత్తం నెల కొనాలని భక్తులు ప్రార్థిస్తారని అన్నారు. దీపాల వెలుగులతో చౌటుప్పల్ కాంప్లెక్స్ పరిసరాల ఆధ్యాత్మిక శోభను సంతరించుకుందని కొనియాడారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో ప్రజలు భక్తి భావంతో పాటు, ఐక్యత, సామాజిక సౌప్రభృత్యాన్ని పెంపొందించేందుకు దోహదపడుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరు భక్తిశ్రద్ధలతో గణనాథుడిని పూజించి, సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ వ్యాపారస్తులు, గోశిక కరుణాకర్, బద్దం లింగారెడ్డి, గోశిక పాండు, మసరం యాదగిరి, లోక విష్ణు, గోలి యాదగిరి, ములుగు లక్ష్మయ్య, దొంత మల్లేశం, కర్నాటి శ్యామ్, మాజీ ఎంపిటిసి గోశిక సుమతి, క శాంతి శ్రీ..ం

# హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నెలపాటి రామారావు పుట్టినరోజు సందర్భంగా గణేష్ మండపం వద్ద మహా అన్నదాన

### గణేష్ మండపం ఆవరణంలో ఘనంగా నేలపాటి రామారావు జన్మదిన వేడుకలు

**ఎల్బీనగర్,21 సెప్టెంబర్ :** హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తన పుట్టినరోజు సందర్భంగా నేలపాటి రామారావు ఆధ్వర్యంలో వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ప్రశాంత్ నగర్ కాలనీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కమ్యూనిటీ హాల్లో నెలకొల్పిన గణేష్ మండపం వద్ద పెద్ద ఎత్తున మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి హాజరైన యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయ కమిటీ సభ్యురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్ తో పాటు పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, నేలపాటి రామారావు అభిమానులు, మిత్రులు పెద్ద ఎత్తున హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా విగ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేలపాటి రామారావు మాట్లాడుతూ తన పుట్టినరోజు వేడుకలను



వినాయకుని సన్నిధిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి విఘ్నేశ్వరుడి ఆశీస్సులు, పెద్దల ఆశీర్వాదంతో జరుపుకోవడం తనకి ఎంతో ఆనందాన్ని కలిగించిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సుమారు రెండు వేల మంది భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామివారి ప్రసాదాన్ని స్వీకరించినట్లు ఆయన వెల్లడించారు.